డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య

శ్రీ నిడదవోలు వేంకటరావు



"ఎంత ఉన్నతమైన వృక్షానికైనా దాని మూలము బాగాక్రింది భాగానే ఉంటుంది" అనే చైనాసామెత జ్ఞాపకానికి వస్తోంది. ప్రపంచంలో పేరుపొందిన మహాపురుషుల జీవితచరిత్రల్లో ఈసామ్యమే కనబడుతూంటుంది. కొన్ని సంవత్సరాల క్రిందట ఆంధ్రరాష్ట్రమహాసభ యేలూరులో సమావేశమైనప్పుడు అక్కడికెళ్లవలసి వచ్చింది. హైస్కూలులో జరిగిన విందునకు డా॥ పట్టాభి, మంగిపూడి వేంకటశర్మ, చెరుకువాడ నరసింహం, తాడిమేటి కుటుంబశాస్త్రిగార్లు, నేను మరికొందరు మిత్రులము కలిసి సత్యనారాయణపురం నోడ్డునుండా వెడుతూండగా పట్టాభితో నన్ను గూర్చి, "నేను నాచిన్నతనంలో ఈరోడ్డుమీదుగా ప్రతిరోజూ బడికిపోయి చదువుకుంటూండేవి రోజులు నాకిప్పుడు జ్ఞాపకంవస్తున్నాయి. ఆరోజుల్లో నాకు రెండు ధోవతులు, రెండు ఖద్దువాలు, రెండుజతల్రామే చొక్కాలు ఉండేవి. ఒకజత ఉతికి ఆరవేసుకుని, ఒక రోజులో నామాన్యుడైనా, పేదవాడైనా, జతకట్టుకుని బడికిపోతూండేవాడను. నాబట్టలు పుస్తకాలు పెట్టుకొనుటకు బందులు, తాళములేని దేవదారుపెట్టె ఒకటియుండేది. నేను ఏటేటా ప్రతిక్లాసులోను మొదటి తరగతిలో ప్యాసౌతూండడము చేత నాకు నాకు బహుమతులు క్రింద పుస్తకాలు, వస్త్రములతో పాటు డబ్బుకూడా యిస్తూండేవారు. ఆడబ్బును నేను పుస్తకములు తెరచినప్పుడేర్పడే వెనకసందులోదాస్తూండేవాడను. నాకిక్కడినిదురువుపూర్తి చేసుకుని బందరు చదువుకొనేటందుకు వెళ్లేటప్పటికి, ఈవిధంగా నాదగ్గరకొంతడబ్బు చుమకూడింది. ఆడబ్బుతో నేను బందరు వెళ్లికాలేజీలో ప్రవేశించాను" అన్నాడు.

పరిశ్రమశ్రద్ధ

పట్టాభి ఆగర్భ శ్రీమంతుడు కాకపోయినా, చిన్నతనమునుండి తెలివి తేటలవల్లను, పరిశ్రమవల్లను, శ్రద్ధవల్లను అభివృద్ధిలోనికి వచ్చినవాడు. ఎక్కడనో యేలూరు తాలూకాలోని 'గుండుగొలను' గ్రామంలో జన్మించి క్రమంగా ఉన్నతవిద్యాభ్యాసం చేసి, నేడు హిందూదేశమునందలి మహానాయకులలో మహామేధావంతుడుగా పరిగణింపబడుతున్నాడంటే-ధనబలంవల్ల గాక, కేవలము బుద్ధిబలంవల్లనే ఇంతటి ఉన్నతస్థానానికి రాగలిగాడని చెప్పవచ్చును. తండ్రి ఒక గ్రామానికి కరణీకముచేసే సామన్యగృహస్థుయిరప్పటికీ ఆరోజుల్లో కరణాలకుండే పలుకుబడే, గ్రామపరిపాలనా దక్షత, నిరక్షరత్వము, బాలభార్యత్వము, ధర్మనిర్వహణము మహారాజ్య తంత్రశాలలోకూడా అపరూపములుగా నుండేవి. ఒక్కొకకరణము ఐశ్వర్యములో సామాన్యుడైనా, పేదవాడైనా, ఉల్లోకిపట్టిన అతిథి అభ్యాగతులకు అతిథ్యమిచ్చి ఆదరించడానికి, గ్రామంలోకి వచ్చినకవులను, పండితులను సమస్తవిద్యల వారిని గ్రామంలో సామ్మజమచేయించి సత్కరించడానికి నాయకుడుగానూ, పాలకుడుగానూకూడా ఉండేవాడు. శంకరకవి తన 'హరిశ్చంద్రోపాఖ్యానము'ను జలసీమ (జల్లసీమ) లోని ఒకకరణమునకు కృతి ఇచ్చాడంటే, ఆకాలంలో కరణాలు ఎట్టి కవితాప్రియులు, గౌరవనీయులుగా నుండేవారో మన మూహించుకోవచ్చును. ఎల్లాగో తన జన్మస్థానమగు నుండుగొలనులో చదువు ముగించుకుని, నెమ్మదిగా యేలూరు మిషన్‌హైస్కూలులో తల్లి దండ్రులు సంపూర్తవచ్చిన అత్యల్ప సహాయంతో, కష్టనిష్ఠూర్యాలను సహించి, పైనిచెప్పినవిధంగా బందరు ప్రవేశించాడు.

విద్యార్థిదశ

ఆరోజుల్లో గోబులుకాలేజీలో ప్రధానాధ్యాపకుడుగా నున్న, బ్రహ్మమతాచార్యుడను రఘుపతి వేంకటరత్నంనాయుడుగారు పట్టాభిలో ప్రతిభలిస్తూన్న వివేకము, వినయములవల్ల ఆకర్షింపబడుచేత ఈతనిని తనకు అభిమానపాత్రుడను శిష్యునిగా జేసుకున్నాడు. రఘుపతి వేంకటరత్నంనాయుడు మొట్టమొదటినుండి విద్యకు, విజ్ఞానానికి, వినయమునకూ ఇచ్చేటంత విలువను విత్తమునకు ఇచ్చేటంత విలువను విత్తమునకు ఇచ్చే స్వభావంకలవాడు కాడనే నీవిషయం అందరకూ తెలిసినదే. అందులోను మహర్షి సదయహృదయుడు. ఆదీ కాకుండా విద్యార్థులను పితృవాత్సల్యంతో లాలించే అలవాటాయనకు. ఇక పట్టాభికి కాలేజీలో పేరకం చెల్లించవలసిన అవసరమే కలుగలేదు. ఆతడు 1896-97 సంవత్సరంలో యఫ్. యే. లో చేరి తన నిరంతర పరిశ్రమఫలితంగా మొదటితరగతిలో ప్యాసై తన ఆచార్యునికి తల్లిదండ్రులకు ఆనందంకలుగజేశాడు. బందరులో వేంకటరత్నంనాయుడుగారి యొద్ద శిష్యత్వంవల్లనే ఉదారమగు మతాభిప్రాయాలు, విజ్ఞానసంపత్తి, సమయజ్ఞత, సరసవాచాలత అలవడినాయి. కాలేజీలో విద్యార్థిమండలిలో జరిగే డిబేటింగులలో పట్టాభి అసామాన్యమగుబుద్ధి కౌశలమును జూపుతూ ఆనాడే ప్రతిభావంతుడని పేరు పొందాడు. ప్రతిభావంతుడగు వానికి సహాయమునకు కొదవ ఎట్లా కలుగుతుంది? ఆకూడితంగా, అసంకల్పంగా లభ్యమైన శింగరాజు సుబ్బారావు పంతులుగారి విద్యార్థి వేతనంతో చెన్నపురికి వెళ్లి క్రిస్టియన్ కాలేజీలో బి. యే. తరగతిలో ప్రవేశించి చదువు ప్రారంభించాడు. ప్రభుత్వోద్యోగాలలోనూ, దేశంలోనూ ప్రతిభాశాలురని పేరుపొందిన, ఉన్నతస్థానాలలో నుండిన చాలామంది పెద్దలు పట్టాభికి సహాధ్యాయులుగా నుండేవారు.

పాణిగ్రహణము

పట్టాభి చెన్నపురిలో చదువుకునే రోజుల్లోనే వివాహమైనది. ఆరోజులలో గంజాం వేంకటరత్నంపంతులుగారు కాకినాడలో ప్రఖ్యాతిగాంచిన ప్రజానాయకుడు, సమర్థుడను న్యాయవాది. రైతులకు సంబంధించిన సమస్త విషయములలోనూ ఆతడు పాటుపడుతూండడమే కాకుండా, గోదావరి జిల్లాసంఘముద్వారా అనేక ప్రజాహిత కార్యములను నిర్వహిస్తూండేవారులో ఎక్కువ ఆసక్తికి, ఉత్సాహమును చూపుతూండేవాడు. ఐశ్వర్యమునకుకూడ కొదవలేదు. ఈతడు తనకూతురు పాణిగ్రహణంకోసం దేశమంతా గాలించాడు. కాలేజీ లన్నీ కలయ దిరిగాడు. తుదకు చెన్నపట్టణంలో పట్టాభి చదువుకొంటూన్న క్రిస్టియన్ కాలేజీకి తీకి వెళ్లాడు. రూపంలోనూ, గుణసంపదలలోనూ, సద్వర్తనలలోను తనకు నచ్చిన ఈయువకుని క్రిస్టీపాలు సులభమైన తన అల్లునిగా నిర్ణయించుకున్నాడు. వెంకటరత్నంపంతులు సదసద్వివేకము, వ్యవహారజ్ఞానములనాడపటచేత ధనవంతునికి తలయొగ్గక విత్తహీనుడైనా, విద్యావినయసంపన్నుడగు ఈ విద్యార్థియే తన కూతురుకు తగిన వరుడని నిర్ణయించుకున్నాడు. అప్పటిలో వేంకటరత్నంపంతులుగారు పిఠాపురం రాజాగారి స్టేషనరయి యుండినముచేత, పిఠాపురమునుండి రాజాగారి రాణీను, అంబాబాయిని తెప్పించి, దానిమీద పట్టాభిని కాకినాడ నగర వీధులనుండా ఊరేగింపు చేయించి, మహావైభవంగా పాణిగ్రహణము మహోత్సవం జరిపించాడు. పట్టాభిని గృహలక్ష్మితోబాటు భాగ్యలక్ష్మికూడా వరించడంవల్ల ఉప్పటినుండి ఆతని ఉన్నత విద్యాభ్యాసానికి ఏఅంతరాయము లేకుండా సాగిపోయింది. మామగారి ధనసహాయంతో ఉన్నతే వైద్యవిద్యా పట్టభద్రుడయ్యాడు. సహజంగా విద్యాధికుడు, విద్యార్థివాని అగు వేంకటరత్నం పంతులు కేవలం విద్యా వినోదియగు పట్టాభిని అల్లునిగా చేసుకున్నాడంటే అందు ఆస్వభావమేమీలేదు.

ప్రతిభావంతుని

రలను ఏవిషయంలో పెట్టినా, దానిలోనే తన ప్రజ్ఞేగ ప్రాథాన్యాన్ని ప్రభావాన్ని చూపుతునే యుంటుంది. ఆరోజుల్లో ఆతడు ఉన్నతవైద్య విద్యాపట్టములను పొందిన డాక్టర్లలో గొప్ప సామర్థ్యము గలవాడని పేరు పొందాడు. రోగనిదాన, రోగనిర్ణయములలోనూ, ఔషధములు నిర్ణయించుటలోనూ అనన్యసామాన్యమగు చాకచక్యముగల వాడని వాడుకపడ్డాడు. ఆతడు తన వైద్యవృత్తిలో నెంత సమర్థుడో, ధనార్జనములో గూడ అంతటి శ్రద్ధ చూపుతూండేవాడు. ధనార్జనము చేయగలనేర్పు, దానిని సద్వ్యయముగా, జాగ్రత్తగా కర్చుచేయు పరిజ్ఞానము కూడా అతనికున్నాయి. పట్టాభి, విద్యార్థిదశనుండే సరళమైన, నిరాడంబరమైన జీవితమును గడపుటకు అలవాటు పడ్డవాడగుటవల్లను, స్వతంత్రముగా వైద్యవృత్తిచేసి సంపాదించుకోగలవనే మనోధృఢతగలవాడగుట చేతను, గవర్నమెంటు ఉద్యోగమును ఆశించక ప్రజాహిత జీవనమునకు, ఆత్మస్వాతంత్ర్యార్థికి ఎక్కువ అవకాశం కల్పించుకున్నాడు. అతడు ప్రథమునుండి స్వాతంత్ర్యప్రియుడు. ఒక స్నేహితుడు నాతో, రోగపరీక్షలో హైదరాబాదులోని మేజరునాయ డెంతటి సమర్థుడో, మన పట్టాభికూడా అట్టి సమర్థుడేను, ఆతని నిర్ణయం As sure as gunshot అన్నాడు.

ప్రజాసేవ

పట్టాభికి పదవీవ్యామోహంకంటె ప్రజాసేవయందధికరుచి యెక్కువ. మన దేశమునందు జరుపబడుతూ వచ్చిన మహాసభలయందాదరము పొర్గొంటూ, రైతుసమస్యలలో నేమి, రాజ్యాంగ వ్యవహారములలో నేమి సముచితములైన, అమూల్యములైన సలహాలనిస్తూ కార్యకలాపాన్ని నడిపిస్తూ వచ్చినవారు, సభాధ్యక్షుడీ పీఠాలలంకరించాలనే వాంఛ ఆతనిలో నెప్పుడూ కలిగేది కాదు. ఈసంగతినే చాలా సంవత్సరాల క్రితం బరంపురంలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర మహాసభాధ్యక్షత వహించినప్పుడు స్పష్టంగా చెప్పాడు. ఎప్పుడైనా సూటికీ నోటికీ ఒకసారి యిట్టి స్థానాలలంగరించవలసినస్తే, అది ఇరవగల బలవంతంమీద గాని అరని యిష్టంమీద కాదు. జోకియాజోకియ రాజ్యాంగతంత్రాల సంబంధములను యావస్తు గ్రంథములను దగుశ్రద్ధతో చదువుకూ, వాటిని అవగతము చేసుకుంటూంటడములో అతనికి శ్రద్ధ ఎక్కువ. రాష్ట్రీయవ్యవహారసంబంధములను పెట్టసులు శాసనసభలో ప్రవేశపెట్టబడినప్పుడు, వాటి సంబంధములను చర్చలు జరుగునప్పుడు సాధనమున్నప్పుడు వాటికి సంబంధించినవిషయము లన్నింటిని పూర్వాపరసంబంధములను క్రోడీకరించి నివరములతో లెక్కలతోసహా సమకూర్చుకుని ప్రజాప్రతినిధులను శాసనసభ్యులకు అందజేస్తూండడము అతనికి బాలాకాలమునుండి పాటిపాటినైనపోయినది. అప్పుడప్పుడు అప్పట్లో చెన్నపురిపట్టణానికి సభ్యులుగా నుండిన గంజాం వేంకటరత్నం పంతులు, కృత్తివెంటి పేర్రాజుపంతులు, మైనేని రామచంద్రరావు, శ్రీ రాజా కొచ్చెర్లకోట వేంకటకృష్ణారావు బహద్దరు మొదలైనపెద్దలు రేమ వాదములను బలపరచి కొనుటకు కావలసిన సాధనసామగ్రినంతా ఈతనివల్లనే పొందుతూ అనేకముఖ్యవిషయములు తెలుసుకుంటూండేవారట. మన దేశంలో కెలరేగిన వందేమాతరం తల్లడిల్లుతూ విశ్వసందర్శనములో తెలుసుకోనంతో జాతీయప్రబోధం కలిగించినవారిలో బందరునాయకులే నాయకత్వం వహించారని చెప్పవచ్చును. కట్టూరి సూర్యనారాయణరావు, కుట్నూరి కృష్ణారావు, స్వర్గీయకోపల్లె హనుమంతరావు, కోటా త్రిరామశాస్త్రి, డా॥ పట్టాభి సీతారామయ్య చాలామంది పెద్దలు ఆనాడు పత్రికలద్వారా ఉపన్యాసాలమాలంగా హరికథలరీత్యా ప్రచారాలు గావిస్తూ విశేషంగా రాజకీయచైతన్యం కలిగించారు. ఆధమయంలోనే అనుకుంటాను. అప్పటి నిర్మాణకార్యక్రమంలో నాకటివైనవ జాతీయవిద్యను ప్రోత్సహించడానికి పట్టాభి పెద్దలసహాయంతో బందరులో జాతీయ కళాశాలను స్థాపించాడు. ఆతని యాజమాన్యంక్రిందనే అది చాలాకాలంవరకు నిర్వహింపబడెంది. ఆతడు తీరికసమయములో కళాశాలనిద్యార్థులకు బోధకుడుగాకూడ పనిచేస్తూండేవాడనికూడా జ్ఞాపకం. ఆరోజుల్లో కోపల్లె హనుమంతరావుపంతులుగారు, పట్టాభి కలిసి జాతీయవిద్యాస్వరూపాన్ని నిర్వచిస్తూ ఒకపుస్తకాన్నికూడా వ్రాశారు. పట్టాభి అనిబిసంటమ్మ తెచ్చిన హోంరూలు ఉద్యమములో మిక్కిలి యుత్సాహంతో పనిచేసిన ప్రముఖులలో ప్రధానుడు. విజ్ఞానస్వరూపులైన ఆనిబిసంటమ్మ పట్టాభిలోగల విద్యాజ్ఞానములను విధినియమయథేచ్ఛానుసారం జాలి కలిగి యెనలి గౌరవాదరములను జూపుతూండేవి. ఈతడు బందరులో నెలకొల్పిన జాతీయ సంఘమున కాయన ధనసహాయము చేసిన మంచి ఈతనియందును చూచిన కార్యదక్షతపరాయణత్వమునందును ఎంతటి నమ్మకము కలదో మన మూహించుకోవచ్చును. ఒకసమయమున అడయారులో ఆమెగారి మే ఉపయోగించుకుంటుండే బంగాళా కప్పసాగర్లతో తనకు స్వయంగా కాఫీ యిచ్చిందని సంభాషణసందర్భంలో ఆతడు మిత్రులతో చెప్పుకొంటగా విన్నాను. ఆమెకతనిపైగల గౌరవభావమున కింతకంటె నిదర్శనమేమి కావలెను? (సశేషం)

కాంగ్రెసువాదుల అభిప్రాయాలు

గాంధిజీ తెలుసుకోగోరుతున్నారు

పంచగని, జులై 20: తానన్నూ, రాజగోపాలాచారిగారూ కలిసి హిందూముస్లిం సమస్యాపరిష్కారానికై జిన్నాగారి కంపిన రాజీ మరతులను గురించిన్నీ, రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తము గిడ్డుగారి ద్వారా కావించిన ప్రకటనలను గురించిన్నీ వివిధ రాష్ట్రముల కాంగ్రెసువాదుల అభిప్రాయాలను తెలుసుకోటానికి మహాత్మగాంధి కుతూహలుడై వున్నాడని తెలుస్తున్నది.

పై రెండిటి విషయములోనూ కాంగ్రెసువాదుల అభిప్రాయాలు సేకరించి గాంధిజీకి పంపవలసిందిగా వివిధ రాష్ట్రముల కాంగ్రెసు నాయకులకు తెలియజేశారని కూడ తెలియవచ్చింది.

పంచగనికి అస్సాం కాంగ్రెసు నాయకుల పయనం

గౌహతి, జులై 19: అస్సాం పక్షనులు గాంధిగారికి విశదపరిచి, వారి సలహాపుచ్చుకునేందుకై అస్సాం కాంగ్రెసు నాయకులిద్దరు పంచగనికి బయలుదేరారు

మాజీ ప్రధాని శ్రీ గోపినాథ్ బార్డోలాయిగారు పై అస్సాం వదలి పోరాదని నిషేధమున్నందున, వారు స్వయంగా గాంధిగారిదగ్గర వెళ్లలేకపోయిరి.

పూనా కాంగ్రెసువాదుల సమావేశం

పూనా, జులై 20: పూనాలోని కాంగ్రెసు వాదులందరు సమావేశమై రాజీయ సమస్యనుగురించీ సాధ్యపరిష్కారాన్ని గురించీ గాంధిజీ కావించిన ప్రకటనలను చర్చించిరనీ తమ అభిప్రాయాలను గాంధిగారికిపంప నిశ్చయించారనీ తెలుస్తున్నది.

ఖేరగారు గాంధిజీని చూడబోతున్నారు

బొంబాయి, జులై 21: గాంధిమహాత్ముని పిలుపుపైన బొంబాయి మాజీ ప్రధాని బి. జి. ఖేరుగారు ఆదివారం ఉదయం బయలు దేరి పంచగని వెళ్లుకున్నారు.

ఆగస్టు రెండోవారంలోగాని, మూడోవారంలోగాని బొంబాయి శాసనసభలోని కాంగ్రెసుసభ్యులు సమావేశం కూడా జరపబోతారని తెలుస్తున్నది.

ప్రజావసరములైన వస్తుసామగ్రులు

పెద్ద నగరాలలో సంజాయిషీ యిచ్చే ఆఫీసర్లు కావాలి

ఢిల్లీ, జులై 20: కొనుగోలు దారుల మహాసభ యీ వారం మొదట్లో రెండుదినములు ఢిల్లీలో జరిగినది. ఈ సభలో యీక్రింది రెండు విషయములు అంగీకరింపబడెను ఏరకం సరకులు ఈదేశంలో అదలే ఉత్పత్తియగుట లేదో అట్టి వాటిని విదేశాలనుండి యిక్కడకు దిగుమతి చేయవలెనని యీ సభవారు తీర్మానించారు. గవర్నమెంటువారినిగ్రహించుకూడా ఇదే.

పెద్ద నగరములలోను, పెద్ద వ్యాపార కేంద్రములలోను ప్రజావసరములైన వస్తుసామగ్రుల సరఫరాలను గూర్చి కావలసిన సంజాయిషీలను ఇచ్చుచుండుటకై సంజాయిషీ ఆఫీసర్లను కొందరిని ఏర్పాటు చేయవలెను.

బహుమానము రు. 1,000.

మెసో రైడ్ పిల్స్ అనేకరోజులుగా నిరిగిపోయిన బురుసాస్రావమును ఒకేదినములో చక్కచేయును. వెల రూ. 5-8-0 మెస్రోలైడ్ స్పెషల్ బురుసాస్రావమును వెంటనే చేకూర్చుత్తరగంట వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 సం॥ తాత్కాలికమునుగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 100-0 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmardi, LAHORE, 3 (2-91)

రోజులు మారినవి

1780

మనాడు 1780సం॥లో అబ్రహం లూయిస్ బ్రిగేట్ అనువాడు హెయర్‌స్ప్రింగ్ తయారుచేసెను. దానికి ఆయన పేరే వచ్చినది.

1944



ఓపెన్ మినియేచర్ 'డి'
18 క్యా॥ సాలిడ్‌గోల్డు హెచ్‌కేసు.....రు. 400

ఓపెన్ సెమీ ధిన్ 8'' సైజు
18 క్యా॥ సాలిడ్‌గోల్డు హెచ్‌కేసు.....రు. 310

హెయిర్‌స్ప్రింగు, బ్యాలెన్సుచక్రమును కంట్రోలు చేయును. అవి చేయులను ఉక్కు మనుష్యులవెంట్రుకలో చూచినవంత దళసరి మాత్రమే వుండును. బాగ చేయులవారకు పెర్మెంట్‌వారీలను తయారుచేయు గొప్ప నిపుణులైన పనివారం వంటివారితో అటువంటి సున్నితమైన పని మట్లు తయారుచేయబడి బిగింపబడును.

రత్నాలు సరిగా లేనందున, ప్రకటించిన రత్నాలన్ని మేము సప్లయి చేయలేకపోవచ్చును. కాని మూస్టాకులోవుండే సౌకర్యమైనంతవరకు అర్హత్లు ప్రకారం గడియారాలు పంపబడుచుండును.

వెస్ట్ ఎండ్ వాచ్ కంపెని, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH Co.
Bombay • Calcutta

అధికముగా ఖర్చుచేయక మీయొక్క పండ్లను, నోటిని సరియగు మార్గమున శుభ్రపరుచు కొనుటకు వీలగును!



పంటిని తోముటకు ఇది సరియగు మార్గము

కూడదు: మంచి వాసనలేని ఏ వస్తువును ఉపయోగించ కూడదు. నోరు శుభ్రముగా లేని ఎడల దుర్వాసన కొట్టును.

మంచిది: క్రిమి నాశన గిబ్స్ డెంటిఫ్రిస్ మంచి వాసనయు, మంచి రుచియును కలిగించు చున్నది. నోటిని ఆరోగ్యముగా యుండునట్లు చేయు చున్నది.

ఖర్చు అధికము లేదు. నెలకు ఒక అణా మాత్రమే ఖర్చగును గిబ్స్ డెంటిఫ్రిస్ ఖరీదు చాలా తక్కువ. ఎక్కువ కాలము వాడవచ్చును. ఇట్టి ఆశ్చర్యమైన క్రిమినాశన డెంటిఫ్రిస్ 500 సారులు ఉపయోగించదగినది. ఒక అందమైన పెట్టెలో యున్నది.

Gibbs Dentifrice

ఉపయోగించుట సులభము

GD.11-111 TL D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

వేసవికాలమున

గోల్డెన్ చందనపు సబ్బు

గొప్పగొప్పవారిచే వాడబడుచున్నది.



స్వచ్ఛమయిన చందనపుతైలముతో శాస్త్రీయముగా తయారుచేయబడినది

బెంగాలు కెమికల్సువారి ప్రాడక్టు.

ఏజెంట్లు:—ఎస్. దేశాయి గౌంపెనీ అండ్ కో., 41, బండర్ వీధి, మద్రాసు.

తక్కువ ప్రీమియములు అధికలాభములు

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు. మచిలీపట్టణము—భారత దేశమునందు అంతటను ఆఫీసులు. కిలవు

అతి తక్కువ వ్యయములు కలిగి (12% మాత్రమే) అతి సమర్థతగల నిర్వాహణానుభవమున్న బీమా కంపెనీ

అమలులోనున్న వ్యాపారము	రు. 2,50,00,000
ఆస్తులు	రు. 55,00,000

విద్య, విజ్ఞానము పెంచుగల మా త్రైమాస పత్రికలను గురించి వివరములు వ్రాయుడు.

లక్షాధికారులు, ఆస్తిపెద్దలకు ఉద్యోగ లక్షణములు గల్గి, వివరములు రాయండి.

బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్., తంబుచెట్టి వీధి, మదరాసు.

[కథ]

కారణం?

శ్రీ దిగుమర్తి రామారావు

సెలవు లింకా అయిపోకుండానే నీవరావూ, రామం కలుసుకున్నాగు పరీక్షలైపోయి నెల్లాళ్లు కావచ్చింది. తన బంగళువులను చూసివచ్చునని, అంతకంటే ముఖ్యంగా తన స్నేహితుడు నీవరావుని కలుసుకోవచ్చునని రామం ఆతురుపడ్డాడు. వచ్చినవాటి సాయంకాలమే మిత్రుడింటికి వెళ్లాడు. అనుకోకుండా కలుసుకున్న మిత్రుణ్ణి చూసి నీవరావు చాలా సంతోషించాడు.

ఇద్దరూ కాఫీతాగాక నీడపట్లు పీలుస్తూ షికారుపోయారు. ఈ సంగతులూ ఆ సంగతులూ ఖులాసాగా కొచ్చుకుంటూ ఉండగా, ఇంతలో నీవరావు అన్నాడుగదా: "ఒరేయ్ ఈమధ్యనో గమ్మత్తు జరిగింది"

"అయితే ఊరికినే కూర్చోలేదన్నమాట; ఎవట్లా ఆశ్చర్యాయి?" అన్నాడు ఉపాయగా రామం.

"నీకోసం ఇంకా బాగా తెలీదుకాని, మంచి రకమే లానుంది."

"కథ ఎంతవరకు వచ్చింది చెప్పేటి; అయితే పెళ్లైనట్లేనా? ఎంతే వయసుంటుంది?" అని మరీ ఉపాయగా ప్రశ్నించాడు రామం.

"పెళ్లవయినట్టే ఉంది. అంత మరీ చిన్న పిల్లకాదు" అని కొంచెం సిగ్గుపడుతూ అన్నాడు నీవరావు.

"ఫరవాలేదులే. పెద్దపిల్లయితే మరీ మంచిది" అన్నాడు నవ్వుతూ రామం. "మరి కథకానీ." నీవరావు చెప్పసాగాడు: "వారం రోజులకిందట మొట్టమొదట నీనీ గూలో చూశానురా అవిడని. నేను రెండు మూడుసార్లు అవిడవేపే చూశాగ, నావేపు ఒకసారి చూసింది. సరే బాగుంది అనుకున్నాను. నీనీమా అయిపోయాక వాళ్లెక్కడో చూడాలని వెళ్లిగా అవిడనక్కాలే వెళ్లాను."

"అవిడతో మరికథయేదూ?"

"లేకేం. ఇంకెవరో మరిఇద్దరు ఆడవాళ్లూ, చిన్నపిల్లలూకూడా ఉన్నారు"

"అవిడపిల్లలే!"

"అనుకుంటాను" అన్నాడు, సిగ్గుపడుతూనే నీవరావు.

"అయితే అవన్నీయు అంటూవేమిటిరా" అని హాస్యం చేసి, నీవరావు సిగ్గుపడుతున్నాడని మళ్లీ అంటాడు, "కానీలే. పిల్లలుంటే మన్చిదేమిటి" అని నవ్వుతూనే రామం కొనసాగించాడు.

"తరవాతకూడా నేను జరకాలపడ్డున్నానని పోల్చుకుంది. అప్పుడప్పుడు వెనక్కి తిరిగి చూసేకూడా"

"ఓహో! రెండుచూపులతోనే జమకుదుంపుదామనుకున్నావ!" అన్నాడు రామం.

"ఇదుగో. వాళ్లింటివాకా వెళ్లాను. అక్కడ, ఇంట్లోకివెళ్లేముందు తిరిగి నన్నే చూసింది. తిరువాత నేను హాయింటికివచ్చేశాను. ఆరెండోరోజు సాయంకాలం ఆఫీసులోంచేసికొరు వెళ్లాను; ఆఫీసుగుర్తుఉంది కదూ.

కొని మొదట ఎవరూ కనిపించలేదు. కొంచెంసేపు బాయారా తిరిగి ఆఇంటిముందు నుంచే వచ్చాను. అప్పుడు ఆవిడ వరండా మీద నిల్చునిఉంది."

"నీకోసమే అయిఉంటుంది." అన్నాడు రామం.

"ఏమోమరి. పిల్లలుకూడా ఆవెతోనే వరండామీద ఉన్నారు. నన్ను పోల్చుకుంది. నేను దగ్గరగా కిర్లీలదుకాణంఉంటే అక్కడ సోడాతాగి, కిర్లీలుగట్టిస్తూ వెళ్లిగా ఆవిడవేపేచూస్తున్నాను. అంతసేపూ ఆవిడకూడా వరండామీదే ఉంది. తిరువాత రెండురోజులు నేను ఆఫీసులోంచే రెండుమూడుసార్లు వెళ్లినా మరి కనిపించలేదు. చాలా బాధపడ్డాను. మరి కనిపించదనుకున్నాను. కాని మొన్న మళ్లీ కనిపించింది. యథాలాప్రకారం కిర్లీలుగట్టిస్తూ ఆవిడవేపే చూశాగాను. అంతసేపూ ఆవిడకూడా అక్కడే నిల్చుంది."

"మాట్లాడడానికి ప్రయత్నించలేదు రానువ్వూ?"

"అందరూ పోయే రోడ్డుమీదనాట్లాడడం ఎలాగురా? అయినా ఐదు మరి. సంగతి ఏమిటో తెలుసుకోవాలని నిన్న దిన్న ఉత్తరం బయటి రాసి తీసుకొని వెళ్లాను."

"ఏమిటి రాశావేమిటి?"

"అశ్చే ఏమీలేదురా; రెండుముక్కలే: మనం కలుసుకోవడం ఎప్పుడు? ఎక్కడ? అంతే మరి పేరేమీ రాయలేదు."

అదేం ప్రేమ ఉత్తరంరా?"

"ప్రేమ ఉత్తరమేమిటి; ఎంతక్లుప్తంగా ఉంటే అంతమంచిది. మొదట అవిడ కనిపించలేదు. కిర్లీల కొట్టు దగ్గర కొంతసేపు కాలక్షేపం చేస్తూండగా వరండామీదకి వచ్చింది. ఆ ఇంటి ముందుకంటే వెళ్తూ ఆవిడ చూసేట్టుగా ఆఫీసువాళ్ల మెట్లమీద పడేశాను."

"తీసిందా?"

"వెంటనే తియ్యలేదుకాని, తీసే ఉంటుంది. అప్పుడు కొంచెం సీరటిగా ఉండడంచేత బాగా తెలియలేదు. తీసిందనే నా నమ్మకం."

"జవాబేమైనా ఇచ్చిందా?"

"వారికి ఇవాళ ఎదురుచూస్తున్నాను. ఇదిగో వాళ్లింటి చేసే వస్తున్నాను. తెలుస్తుంది లే సంగతేమిటో."

"మరి నేనూకూడా ఉంటే బాగుండదేమో?"

"దానేమిటిరా? ఫరవాలేదులేరా."

ఇంటిని స్నేహితులిద్దరూ సమీపించినప్పటికే సరిగ్గా ఆవిడపైకి వచ్చింది. "అదుగో, ఆఆమ్మాయేనురా" అన్నాడు నీవరావు ఉత్సాహం కనపరుస్తూ.

ఇంకా నీవరావు వాక్యం ముగియకుండానే ఆవిడ నవ్వుతూ "ఏంరా, తమ్ముడూ" అని రామాన్ని సంబోధించింది. మరి పట్టాబిడకూడా ఎందుకు నీవరావు వాకాస్తుగా పిల్లి బూడిదా.

"అందుకు పెళ్లిపోతున్నావు? అక్కడ ఇంటికి వెనకాల ఉండు" అని రామం ఎందుకు స్నేహితుణ్ణి అడగతేకో కారణం తెలియదు. మళ్లీ స్వాధ్యాయప్రేమవారుచే ఇద్దరు స్నేహితులూ.

"ఇదుగో! ఇదుగో! ఇదుగో! ఇదుగో!"

"ఇదుగో. వాళ్లింటివాకా వెళ్లాను. అక్కడ, ఇంట్లోకివెళ్లేముందు తిరిగి నన్ను చూసింది. తిరువాత నేను హాయింటికివచ్చేశాను. ఆరెండోరోజు సాయంకాలం ఆఫీసులోంచేసికొరు వెళ్లాను; ఆఫీసుగుర్తుఉంది కదూ.

కొని మొదట ఎవరూ కనిపించలేదు. కొంచెంసేపు బాయారా తిరిగి ఆఇంటిముందు

"ఇదుగో! ఇదుగో! ఇదుగో! ఇదుగో!"

"ఇదుగో. వాళ్లింటివాకా వెళ్లాను. అక్కడ, ఇంట్లోకివెళ్లేముందు తిరిగి నన్ను చూసింది. తిరువాత నేను హాయింటికివచ్చేశాను. ఆరెండోరోజు సాయంకాలం ఆఫీసులోంచేసికొరు వెళ్లాను; ఆఫీసుగుర్తుఉంది కదూ.

కొని మొదట ఎవరూ కనిపించలేదు. కొంచెంసేపు బాయారా తిరిగి ఆఇంటిముందు